

నల్లగొండ పట్టణంలోని రామాలయంలో మంగళవారం ఉగాది పర్వదిన సందర్భంగా పంచాంగ శ్రవణం చేశారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి క్రోధి నామ సంవత్సర పంచాంగ ఫలితాలు పురోహితులు చదివి వినిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచాంగం ఆవిష్కరణ తిలకించారు.


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 10, ఏప్రిల్ 2024 పేజీలు - 8


# కోమటిరెడ్డి బ్రదర్స్‌ని విమర్శిస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం



చండూరు, మేజర్‌న్యూస్ : పేద ప్రజల పాలిట అపద్బాంధవులు కోమటిరెడ్డి బ్రదర్స్‌ని విమర్శిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌లు హెచ్చరించారు. మంగళవారం చండురులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తమ స్థాయికి మించి కోమటిరెడ్డి బ్రదర్సను విమర్శిస్తున్నారని, ఇలాంటివారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వల్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఆగిపాయాయని అనటం సరికాదన్నారు. మున్సిపాలిటీలో బిఆర్ఎస్ నాయకులు రోడ్డు పనులను వారికి అనుకూలంగా మార్చుకోవడం ఎంతవరకు సమంజసమని అన్నా రు. కాంట్రాక్టర్లు బిఆర్ఎస్ పార్టీ వారు కావటంతో ఉద్దేశపూర్వకంగానే అభివృద్ధి పనులు రేపు, మాపు అంటూ ఆపుతున్నారని అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో శేషులేటి వాగు పనులు, వెల్మకన్య ఫిడర్ చానల్, డిగ్రీ కాలేజి సొంతభవనం పనులు ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పట్టణ సీనియర్ నాయకులు దోటి వెంకటేష్ మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపనలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరెన్ని అసత్య ఆరోపణలు చేసిన వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నాలుగు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బంగారుగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్న,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, ఆంజనేయులు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,కావలి ఆంజనేయులు, కట్ట బిక్షం, నాతాల విష్ణు, సాపిడి రాములు పాల్గొన్నారు.

# క్షేత్రపాలకుడికి ఆకు పూజ నిర్వహిస్తున్న పూజారి




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగా యి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణా లతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామి ని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగు ట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 16,33,735.

# ఘనంగా ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఘనంగా ఎన్ఎస్ యుఐ 54వ అవిర్భవ దినోత్సవం వేడుకలని ఎన్ఎస్ యుఐ చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షులు బోయ నవీన్ కూమార్ అధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన్‌లో ఎన్ఎస్‌యుఐ ముఖ్యకార్యకర్తల సమావేశంను ఆదివారం ఘనంగా నిర్వహించి నారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్‌యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకోండ భార్గవ్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మేజరిటీ తో గేలిపించాలని కోరారు. అలాగే ఎన్ఎస్ యుఐ అవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఎగవవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు బోయ శివ, అజయ్, శ్రీధర్, సిద్దగోని భరత్ గౌడ్, బోయ ప్రకాష్ ,బర్కం అభిలాష్‌లు పాల్గొన్నారు.



# యాదాద్రిలో పంచాంగ శ్రవణం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన,యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని,ఆలయ మాడ వీధిలో స్వామి వారి సేవను ఊరేగించి తూర్పు రాజగోపురం వద్ద అర్చకులు అధిష్టింప చేసి ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు వివిధ రాశి ఫలాల గురించి వివరించారు. క్రోధి నామ సంవత్సరంలో యాదాద్రీశులపై ఈ సంవత్సరం వ్యయభారమే అధికంగా ఉందని.ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం సాయంత్రం: స్వాతి నక్షత్రం తుల రాసి గల్గిన నరసింహ స్వామి ఆదాయం 2 పాళ్లు, వ్యయం 8 పాళ్లు..పుబ్బ నక్షత్రం సింహ రాసి గల్గిన అమ్మవారి ఆదాయం 14,వ్యయం 2 పాళ్లు ఉందని వేద పండితులు వివరించారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తుల కోసం మెరుగైన వసతులు కల్పించడం జరిగింది. భక్తుల కోసం చలవ పందిళ్లు వేశారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ ఈవో భాస్కర్ రావు, డిఇఓ దోర్బల భాస్కర్ శర్మ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

సూర్య

10-04-2024 బుధవారం

# ఘనంగా ప్రభుత్వ విప్ కుమారుడు శివమణి జన్మదిన వేడుకలు

## వీరభద్ర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతుల కుమారుడు శివమణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీర్ల ఐలయ్య స్వగృహంలో బీర్ల శివమణి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి బీర్ల ఐలయ్య దంపతులు తన తనయుడు శివమణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఉగాది పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు కుటుంబ సభ్యులతో కలసి యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం నూతన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ భగవంతుని ఆశీర్వాదం ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

# బీజేపిలో చేరిన పిల్లి రామరాజు యాదవ్





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా అధ్యక్షులు డా" నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పిల్లి రామరాజు యాదవ్, రమణ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరినారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర నాయకులు నివేదిత రెడ్డి, శ్రీదర్ రెడ్డి, పోతెపాక సాంబయ్య, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాహిత్యాభివృద్ధికి కవి సమ్మేళనాలు దోహదం

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు

## కవి, విశ్రాంత అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు







కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : సాహిత్యాభివృద్ధికి కవి సమ్మేళనాలు దోహదపడతాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, కవి, విశ్రాంత అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అన్నారు. ఉగాది సందర్భంగా గుంటి రఘునాధస్వామి ఆలయ ఆవరణలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. 40 మంది కవులు హాజరై తమ కవితలను చదివి వినిపించారు. కవులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్ ఎస్ రావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో పుప్పాల కృష్ణమూర్తి, సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య, వంగవీటి రామారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, మధు, బండారు శ్రీనివాసరావు, ఆలయ పూజారి రాఘవాచార్యులు పాల్గొన్నారు.

# చండూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షునిగా కటకం నరేష్



చండూరు, మేజర్‌న్యూస్ : చండూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షునిగా కటకం నరేష్‌ను మంగళవారం నిర్వహించిన బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు పట్టణ బీజేపీ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండి ఏబివిపి విద్యార్థి విభాగంలో చురుకుగా పాల్గొన్నానని అందుకే పార్టీ గుర్తించి బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ, కోమటి వీరేశం,దర్శనం వేణు, స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషిచేస్తానని అన్నారు.

# ఘనంగా నర్రా రాఘవ రెడ్డి వర్ధంతి

## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆదర్శ ప్రజా నాయకులు, నకిరేకల్ మాజీ శాసన సభ్యులు నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి తొమ్మిదవ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి ప్రముఖులన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజులో లేవని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాఘవరెడ్డి కోరారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు. అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ స్కీమ్ అని చెప్పారు. ఏ విషయాన్నైనా కులంకూషంగా చర్చించి పరిష్కరించే వారిని చెప్పారు. ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు. తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో నాయకత్వం గాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి అన్నారు. అమరజీవి నర్రా రాఘవరెడ్డి పేరుతో షుగర్ బిపి ఫిట్స్ పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నామని చెప్పారు. ఇట్టి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, సిహెచ్ లక్ష్మీనారాయణ, ప్రభావతి, ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మన్నెం బిక్షం, బొల్లు రవింద్ర కుమార్, ఎం.నగేష్, సైదాచారి, అశోక్ రెడ్డి, శోభన్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

# ప్రసాదం వితరణ




కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం ఆవరణలో భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు. ఉగాది పండుగ సందర్భంగా వాసవీ క్లబ్ ఉపాధ్యక్షుడు చీదెళ్ల వెంకట సాంబశివరావు, ఉమా మహేశ్వరి దాతృత్వంతో ప్రజలకు ప్రసాదం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు, ఓరుగంటి ప్రభాకర్, చిత్తలూరి భాస్కర్‌రావు, వెంపటి ప్రసాద్, చల్లా లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్, గరిణె శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, కొత్తూరి శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.